DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 01-03-2026

## ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 3

6



## జనగామభూ భారతి పేరుతో భారీ కుంభకోణం..!

- పేరు మార్చి ప్రజలను మోసం చేస్తున్నారు.
- జనగామ-భూ భారతి స్లాట్ బుకింగ్‌లో భారీ అవకతవకలు జరిగాయి

8



# మేడారం అభివృద్ధిపై.. పొంగులేటి ఫోకస్..!!

ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 28

- జాతర పరిసరాలలో భక్తుల కోసం శాశ్వత పనులు..
- జంపన్నవాగు,, చింతలక్రాస్,,
- గద్దెలప్రాంతం.. చిలక లగుట్ట ఏరియ పరశీలన..
- గద్దెల పనులు ఏ మేరకు జరిగాయె పరశీలన,,,
- ఆయాశాఖల అధికారులతో హరితలో సమీక్ష నిర్వహన..
- సమ్మక్క - సారలమ్మ దేవతల దర్సనం..

ఇక మరింత అభివృద్ధి పనులు చేపట్టి మేడారాన్ని ముందుకు తీసుకెల్లేందుకు మాస్టర్ ప్లాన్ లొ భాగాంగా రెవిన్యు, ఉమ్మడివరంగల్ జిల్లాల ఇంచార్జిమంత్రి పొంగులేటి శ్రీనువాస్ రెడ్డి అన్నారు,,మేడారాన్ని మంత్రిసీతక్కతొ కలిసి సందర్శించారు,మొదటగా జాతరలోని ఎనిమిది ఏరియలలో పర్యటించారు, ఎక్కడెక్కడ పనులుచేపట్టాలొ అధికారులకు చూయించారు, మళ్లీ ఈ పనుల్లేవు,,ఆ పనుల్లేవు అనకూడదన్నారు,,పర్మినెంట్ పనులకోసం ఎంతడబ్బైన ఖర్చుచేసెందుకు ముఖ్యమం త్రి సిద్దంగా ఉన్న ట్లు తెలిపారు, తాగునీరు, పారిశుద్యం,,మరు గుదొడ్లు,,విద్యుత్ సౌక ర్యం,,రోడ్లభి వృద్ధి,,ఆరోగ్యం ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు,,జాతర పరిసరాలలొ పర్యటించి మరింతగా చూడటం అధికారుల్లొ ఆశ్చర్యంవేసింద.

11

## సైన్సుతోనే సాంకేతిక నైపుణ్యం సాధ్యం




- వైరా ఏసిపి సారంగపాణి
- నిరంతర శ్రమ,పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన లక్ష్యాన్నైనా సాధించవచ్చు:ఎస్సై పొదిలి వెంకన్న

10

## చత్తీష్ గడ్ అడవుల్లో భారీ డంప్ కలకలం..!!

- రెండు వేర్వేరు ప్రదేశాల్లో నక్సలైట్ల బారీ దంపు,,,
- స్వాధీనం చేసుకున్న భద్రతా బాలాగాలు...
- ఒక డంప్‌లో లక్షల నగదు, మరొకదానిలొబాంబులు..
- మరో డంప్ నుండిభారీఆయు ధాలు,బట్టలూ, ఎలక్ట్రానిక్ సామగ్రి స్వాధీనం,,,

10



# ఎడ్చెర్లపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- **రెండు నెలల్లోనే సర్పంచ్ అట్టం మమత చురుకైన చర్యలు**

**వాజేడు, ఫిబ్రవరి 28 (డీడీ9 వార్త):**

వాజేడు మండలం పరిధిలోని ఎడ్చెర్లపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్ అట్టం మమత బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు పూర్తికాకముందే గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

రాష్ట్రంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయినా గ్రామపంచాయతీకి కనీస సౌకర్యాలు అందించలేకపోయిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గత పాలకుల హయాంలో ప్రారంభమైన పనులు నిలిచిపోవడంతో గ్రామంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని వారు పేర్కొన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో సర్పంచ్ అట్టం మమత గ్రామంలో ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టారు. వీధి లైట్ల మరమ్మతులు, వాటర్ లీకేజీల నివారణ పనులు చేపట్టడంతో పాటు, మూడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న చెత్త బండి ట్రాక్టర్ను ముక్కెర శేఖర్ సహకారంతో రిపేర్ చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు.




అలాగే గత ఎనిమిది నెలలుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామంలో మోటారు రిపేర్ చేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ చర్యలతో గ్రామంలో ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు.

గ్రామాభివృద్ధి దిశగా సర్పంచ్ చేపట్టిన చర్యలను గ్రామస్తులు అభినందిస్తూ, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని కోరుతున్నారు

# మండుటెండలో... పండుటాకు...

- **పింఛన్ కోసం కిలోమీటర్ నడక**
- **నడవలేని స్థితిలో ప్రాణాల మీదికి**
- **వృద్ధులకు ఇంటికి వెళ్లి పింఛన్ ఇవ్వాల్సిన అధికారులు పట్టించుకోక**
- **కలెక్టర్ సారు కనికరించండి**
- **నర్సాపూర్ పోస్టుమాస్టర్ తీరుపై నిరసనలు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపురం గ్రామంలో ఓ వృద్ధుడు పింఛన్ కోసం నానా యాతన పడుతున్నాడు. వివరాలలోకి వెళితే నరసాపురం గ్రామానికి చెందిన కత్తుల గట్టుమల్లు సుమారు 85 సంవత్సరాలు వయసు కలిగి ఉంటాడు. వృద్ధాప్యం కారణంగా నడవలేని స్థితిలో మంచంకే పరిమితమైన సదరు వ్యక్తి నడవలేని స్థితిలో ఉన్నాడు. విధి లేని పరిస్థితిలో పెన్షన్ తీసుకోవడానికి మండుటెండలో కిలోమీటర్లు పైగా నడుచుకుంటూ వెళ్లి, ఎండ వేడిమి కారణంగా మధ్య మధ్యలో కూర్చుంటూ సేదతీరుతూ పెన్షన్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వృద్ధుడి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ స్పందించి సదరు వృద్ధుడి ఇంటి వద్దకే పోస్టుమాస్టర్ వెళ్లి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## బాల్య వివాహ విముక్తా భారత్ ప్రచార రథం కార్యక్రమం –
# నర్మెట్ట, తరిగొప్పుల మండలంలలో విస్తృత అవగాహన

**జనగామ ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త )**

నర్మెట్ట తరిగొప్పుల మండలంల లో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో "బాల్య వివాహ విముక్తా భారత్ ప్రచార రథం" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా చేపట్టి మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రచార రథం ద్వారా గ్రామాల వారీగా తిరుగుతూ బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాల పై ప్రజలకు వివరణ ఇవ్వబడింది. బాల్య వివాహం చట్ట విరుద్ధమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల బోధన సిబ్బంది, భోదనేతర సిబ్బంది విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం - 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం నేరమని తెలియజేశారు. అనుమానాస్పద బాల్య వివాహాల సమాచారం సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు అందించాలని సూచించారు.




గ్రామ స్థాయిలో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి, "బాల్య వివాహాలకు నో చెప్పుదాం - బాలల భవిష్యత్తును కాపాడుదాం" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ ప్రశాంత్ మహిళా సాధికారత ప్రతినిధులు పవిత్ర, హేమలత, స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ అశోక్ లు పిలుపునిచ్చారు.

బాల్య వివాహ విముక్తా భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## బి ఆర్ ఎస్, కార్పొరేటర్లని సన్మానించిన రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

**డిడి9వార్త / రామగుండం మార్చి 1:**

ఈరోజు రామగుండం నియోజకవర్గ లో రామగుండం కార్పొరేషన్ లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లను వారి ఇంటికి వెళ్లి సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ..

ఈకార్యక్రమంలో 58వ డివిజన్ కార్పొరేటర్ మేకల సమ్మయ్య యాదవ్, మరియు 60వ డివిజన్ కార్పొరేటర్ మేకల శారద, మేకల అబ్బాస్, 51వ డివిజన్ కార్పొరేటర్ రామోజు రేఖ మహేష్, 55వ డివిజన్ కార్పొరేటర్ కర్క పద్మజ శ్రీనివాస్ మరియు 06 వ డివిజన్ ఆవుల శ్యామల,తోకల రమేష్, ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాహిద్ పాష, బురుగు వంశీ కృష్ణ, కొండ సురేష్, ఎనుగుల అనిల్, నుచేట్టి యుగేందర్ గజ్జల ప్రవిణ్, మోలుగూరి శ్యామ్, శివనంద, తుమ్మల శ్రీనివాస్,తిరుమల్, బోబ్బిలి సతీష్ కుమార్ పాల్గొన్నారు.






# పాఠశాల స్థాయిలో ఘనంగా సైన్స్ దినోత్సవం

- **లక్ష్మీదేవిపేట హై స్కూల్లో సైన్స్ సంబరాలు**
- **విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు**
- **విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి**
- **ప్రధానోపాధ్యాయులు బండి సురేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఫిబ్రవరి 28 సి. వి. రామన్ రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన రోజు ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపేట లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా వారు తయారు చేసినవి ప్రదర్శనగా పెట్టి వివరించనైనది.తరువాత జరిగిన సమావేశంలో రామన్ ఆవిష్కరణలపై తరగతి వారిగా విద్యార్థులు మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతు సైన్స్ అనేది మన జీవితంతో ముడిపడి ఉంది. నేటి సైన్స్ రేపటి టెక్నాలజీ కాబట్టి

పరిశీలన,ఆలోచన,ఆవిష్కరణ కోణంలో విద్యార్థులు వారి చదువు కొనసాగించాలి అభివృద్ధి ఆవిష్కరణలు మానవ మనుగడను దృష్టిలో పెట్టుకొని జరుగాలి. హాని కల్గించే విధంగా ఉండకూడదు. సైన్స్ ప్రయోగాలు, టెక్నాలజీ అనేది ప్రకృతిని మరియు సర్వ జీవరాశులను కాపాడే విధంగా ఉండాలని మూఢ నమ్మకాలను నమ్మకూడదని అనుభవాలను జోడించి ఉదాహరణల ద్వారా వివరించారు. సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలియజేశారు. ఉపాధ్యాయులు సూత్రాల రవి, పద్మావతి, శ్రీనివాస్, రామకృష్ణ, కొండ్లె కృష్ణమూర్తి, దీప్తి, స్వర్ణలత, సలేంద్రం, సాంబయ్య పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి కడియం శ్రీహరి

**జనగామ ఫిబ్రవరి 28 (డిడి9వార్త )**



రఘునాథపల్లి మండలం కొమల్ల గ్రామానికి చెందిన బొల్లపల్లి చంద్ర మౌళి గారికి 5లక్షల రూపాయల విలువల ఎల్ఓసీని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హైదరాబాద్ లో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే గారి దృషికి రావడంతో వెంటనే స్పందించి అత్యవసర చికిత్స కోసం 5లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి LOC ద్వారా అందించిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల అత్యవసర చికిత్సకు ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు.




## విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం నింపుతున్న ప్రధానోపాధ్యాయులు

**డీ డీ 9, వార్త, ములుగు బ్యూరో :**

పీఎంశ్రీ నారాయణపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవము ఘనంగా నిర్యహించారు. చిన్నారుల ప్రయోగాలు, సైన్స్ రంగవల్లులు ఆకర్షణగా నిలిచాయి, సమావేశం ప్రధానోపాధ్యాయులు టి. ఓదెలు అధ్యక్షుతన నిర్వహించారు. ఏ సమావేశంలో ఉపాధ్యాయులు కమలాకర్, అంజలి రేవతి, సదానందం, అంగన్వాడీ మంజుల పాల్గొన్నారు.

## మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి టి పి ఎస్) వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

- **మణుగూరు - ఏటూరునాగారం ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం.**

**మణుగూరు. ఫిబ్రవరి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని చిక్కుడుగుంట వద్ద గల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిటిపియస్) వద్ద శనివారం నాడు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రధాన రహదారిపై బొగ్గులారీలను డ్రైవర్లు నిర్లక్ష్యంగా బారులు తీసి నిలిపివేయడంతో మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై లారీ డ్రైవర్ ల నిర్లక్ష్యపు పార్కింగ్ కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో గంటల తరబడి ప్రయాణికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## ఆదర్శ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట:ఫిబ్రవరి28(డిడి 9 వార్త)**




ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో ఆదర్శ యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై టైలర్లను అభినందించారు ఈ సందర్భంగా పేద కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నల్లబోతుల వరలక్ష్మి, ఊడ ఉమాదేవి గారి ఇరువురికి తన సొంత నిధులతో రెండు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేసి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ ఈదల సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొనకల శ్రీనివాస్, సెక్రటరీ పాత్రుని అప్పారావు, జాయింట్ సెక్రటరీ నోముల సత్య ప్రసాద్, కోశాధికారి అధికారుల నాగరాజు, ప్రచార కార్యదర్శి నోముల రామకృష్ణ, సహాయ కార్యదర్శి దారా రవి, మహిళా కార్యవర్గ సభ్యులు ఎస్.కె మైభూబి, గుర్రాల స్వప్న, ఎస్.కె వలిమా ,కోలా శ్రీ లత, మరియు గౌరవ అధ్యక్షులు పచ్చ సత్యనారాయణ, జి సమ్మయ్య, వేముల భగవన్నారాయణ, తాడేపల్లి సిద్ధు, ఆరేపల్లి సాంబశివరావు, కోన శ్రీనివాస్, రాజా, సింతయ్య, ఎస్కే మౌలాలి, వీరి అందరి ఆధ్వర్యంలో టైలర్స్ డే ఉత్సవభరితంగా ఎమ్మెల్యే ఆదినారాయణ గారి ద్వారా నిర్వహించడం జరిగినది.

అదేవిధంగా మినుగుల సుశీల

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించారు మెరుగైన వైద్యం అందేలా అన్ని విధాలుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు

అనంతరం ఎర్రంశెట్టి రంగనాథ్ గారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్ , వేల్పుల సత్యనారాయణ,పలువురు వార్డ్ కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## పాలేరు నియోజకవర్గ లారీ యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నరేంద్ర

**ఖమ్మం :ఫిబ్రవరి 28(డిడి 9 వార్త)**

ఈరోజు కోదాడ క్రాస్ రోడ్ పాలేరు నియోజకవర్గ లారీ యూనియన్ ఆఫీస్ ఓపెనింగ్ కి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యుల్ని పిలుపుమేరకు గౌరవ సలహాదారులు నరేంద్ర , గౌరవ అధ్యక్షుడు ఉపేంద్ర, ప్రెసిడెంట్ కిషన్, ఆధ్వర్యంలో కోదాడ క్రాస్ రోడ్డు పాలేరు నియోజకవర్గం లారీ ఆఫీస్ ఓపెనింగ్ వెళ్లడం లారీ ఆఫీస్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగినది. కిషన్ మాట్లాడుతూ ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ఎప్పుడు సాయ సహకారాలు అందిస్తామని మీరు కూడా అదే విధంగా సహాయ సహకారాలు అందించాలని అందరం కలిసి మెలిసిగా ఉందామని కిషన్ కోరడం జరిగినది. ఈ ప్రోగ్రాం కి పాల్గొన్న సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా, వైస్ ప్రెసిడెంట్ వన్ గిరి, వైస్ ప్రెసిడెంట్ భద్రం, సెక్రటరీ జానీ, ట్రెజరర్ సైదులు, జాయింట్ సెక్రెటరీ నరసరావు, మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు,ఈసీ మెంబర్స్ వెంకటేష్ ,వడ్లకొండ శీను, దిలీప్, శ్రీకాంత్, ఫయాజ్, సీతారాం, చిట్టిబాబు, రఘు,పాల్గొన్న సభ్యులు అదేవిధంగా కోదాడ క్రాస్ రోడ్డు లారీ యూనియన్ ఆఫీసులో పాలకవర్గ సభ్యులు మరియు మార్కర్ యూనియన్ అధ్యక్షుడు కిషన్ గారిని సెక్రటరీ జానీ గారిని సాలువ పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు....



## సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**భూపాలపల్లి ఫిబ్రవరి 28 ( డిడి 9 వార్త )**



బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పలు కీలక శాఖల్లో గిరిజన జాతి అధికారులు సేవలందించడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతికి సేవ చేయడం ప్రతి ఒక్కరికి దక్కే అదృష్టమని అన్నారు.

జిల్లా కేంద్రంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారా భవనం మంజూరు చేసినట్లు తెలిపారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆ రోజుల్లోనే బంజారా జాతికి విద్యా, విజ్ఞాన పరంగా దిశానిర్దేశం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గిరిజన సంక్షేమ అధికారి నాగ సాగర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్, కమిటీ సభ్యుడు దేవన్ తదితరులు పాల్గొన్నారు.




# బండారుపల్లి పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం బండారు పల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగివుండాలని,విద్య హక్కు చట్టం గురించి, బాల కార్మికుల చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,బాల్యవివాహ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు.అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ, ఏదైనా న్యాయ సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100కి కాల్ చెయ్యొచ్చని మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,ప్రధానోపాధ్యాయులు బి. నర్సింహా మూర్తి, ఉపాధ్యాయురాలు టీ. అనితాబాయి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న జాతీయ విజ్ఞాన దినోత్సవం

**మహాదేవపూర్ ఫిబ్రవరి 28 ( డి డి 9 వార్త )**

సర్ సీ వి రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ చేసిన రోజు జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి . సైన్స్ ఎగ్జిహిబిషన్, సైన్స్ క్విజ్, విద్యార్థులు సైన్స్ బొమ్మలను రంగవల్లులుగా తీర్చి దిద్దడం అందరిని ఆకట్టుకుంది. వివిధ స్పెసిమన్స్, లాబరేటరీ మెటీరియల్ ప్రదర్శన, చార్ట్ వివరణలు ప్రదర్శించారు. విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చేయడానికి ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఉపకరిస్తాయని ప్రతీ అంశాన్ని విద్యార్థులు నిజ జీవితంలో అన్వయించుకుని ముందుకు సాగాలని ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ అన్నారు. సైన్స్ ఉపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ సీవీ రామన్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి సమాజంలో ఉన్న మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించారు. బయాలజీ టీచర్ తిరుపతి రెడ్డి ఆధారం లేకుండా గుడ్డిగా దేనిని నమ్మకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజయ్య, లచ్చయ్య, అనిల్ కుమార్,సమ్మయ్య, షాజహా బేగం,అనిత,కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి కుంభకోణంపై సిట్ విచారణ చేయాలి

**జనగామ ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త )**

భూ భారతి కుంభకోణంలో రాష్ట్ర బ్యూరో ప్రభుత్వం సిట్ విచారణ చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

భూ భారతి పేరుతో కేవలం ఆపరేటర్లపై కేసులు నమోదు చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి భూ భారతి అక్రమాలపై సిట్ విచారణ చేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భూ భారతి పేరుతో కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను పాల్పడుతున్నారని ఆరోపించారు. సాదాబైనామా క్రమబద్ధీకరణలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ mla తాటికొండ రాజయ్య మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి పై టీటీయూ ఆగ్రహం

- **ఉపాధ్యాయుల జీతభత్యాలపై విద్యా కమిషన్ నివేదికలో పొందుపరచడాన్ని వ్యతిరేకిస్తున్నాం**
- **మొహమ్మద్ సర్వర్ అహ్మద్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ సమర్పించిన తాజా నివేదికలో టీచర్లకు ఎక్కువ జీతాలు ఉన్నాయని అంశాన్ని ప్రధాన శీర్షికగా ప్రస్తావించడం పట్ల తెలంగాణ టీచర్స్ యూనియన్ తీవ్ర అగ్రహం మరియు నిరసన వ్యక్తం చేస్తుంది.

విద్యా కమిషన్ ఏర్పాటులోని ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలోని విద్య వ్యవస్థను సమగ్రంగా పరిశీలించడం పాఠశాలల మౌలిక వసతులు విద్యార్థుల విద్య ప్రమాణాలు బోధన విధానాల పెరుగుదల విద్య నాణ్యత పెంపు వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి వాటిని మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలు సూచించాలి. కానీ కమిషన్ తన పరువు తాను తీసుకోవడమే కాక ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా రిపోర్టులో కమిషన్ కు పేర్కొనడాన్ని మా యూనియన్ పక్షాన ఖండిస్తున్నాం. అదేవిధంగా వ్యాఖ్యలు విద్య వ్యవస్థ పై నమ్మకాన్ని కోల్పోయే విధంగా చేయడంతో పాటు ఉపాధ్యాయుల మనోభావాలను గాయపరుస్తున్నాయి. అనేక దేశాలు పెరిగిన కమిషన్ చైర్మన్ కి ఏ ఏ దేశాలలో ఉపాధ్యాయులకు జీతభత్యాలు ఎలా ఉన్నాయో తెలియకపోవడం దురదృష్టకరం ఉన్న పాఠశాలను మెరుగుపరచడానికి వాటిని రెసిడెన్షియల్ పాఠశాలలుగా లేదా సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని సూచించవలసింది పోయి ఇప్పటికే అనేక రకాల పాఠశాలలో ఉన్న పాఠశాల విద్యా వ్యవస్థలో మరో కొత్త రకం పాఠశాల విద్య వ్యవస్థను సూచించడం దురదృష్టకరం.



ఇప్పటికైనా ఉపాధ్యాయుల జీతాలపై చేసిన వాక్యాలను నివేదిక నుండి వెంటనే తొలగించడంతో పాటుగా ఇప్పటికే ఉన్నటువంటి పాఠశాల విద్యా వ్యవస్థలో వసతులు మెరుగుపరిచి ప్రభుత్వ పాఠశాలలను రెసిడెన్షియల్ లేదా సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని విదేశాల మాదిరిగానే పాఠశాలల విద్యా వ్యవస్థను మొత్తం ప్రభుత్వ యజమాన్యంలో ఉండే విధంగా చలో తీసుకోవాలని మా యూనియన్ డిమాండ్ చేస్తున్నది. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోనే వరకు మరియు పాఠశాల వ్యవస్థలను కాపాడుకోవడానికి ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా సంగీతముగా పోరాటానికి సిద్ధంగా కావాలని పిలుపు ఇచ్చారు.

# పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న రేవంత్ ప్రభుత్వం ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 28(డిడి 9 వార్తలు)**

దమ్మపేట మండలం గండుగలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు 88 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 88,10,208 / రూపాయలతో మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అండగా నిలబడి ఆర్థిక భారం తగ్గిస్తున్నదని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందని స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు మహిళలు ఆర్థికంగా బలపడితే వారి కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు అదేవిధంగా బాల్యవివాహాలపై ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు చట్టపరంగా నిర్దేశించిన వయస్సు (18 సంవత్సరాలు) వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని సూచించారు బాల్యవివాహాలు చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలను గౌరవిస్తూ తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , రావు గంగాధర్ రావు , ఎర్రా వసంతరావు , పగడాల రాంబాబు , వంకా జానకిరాముడు, కూరం అర్జున రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు ఎమ్మార్వో రామ్ నరేష్ , ఆర్ఐలు బిక్షమయ్య , వీరాస్వామి, జూనియర్ అసిస్టెంట్ అలీ తదితరులు పాల్గొన్నారు...





# రక్షిత్ హాస్పిటల్ లో రిపోర్టర్ రమేష్ కూతురిని పరామర్శ



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

హనుమకొండలోని రక్షిత్ హాస్పటల్లో ప్రజాపక్షం ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆలుగొండ రమేష్ చిన్న కూతురు జోష్నా అనారోగ్యంతో రక్షిత్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భూక్య జంపన్న హాస్పటల్కి వెళ్లి జోష్నా ని పరామర్శించారు. డాక్టర్ తో మాట్లాడి జోష్నా ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. భూక్య జంపన్న మాట్లాడుతూ బీటెక్ థర్డ్ ఇయర్ సివిల్ ఇంజనీర్ చదువుతున్న జోష్నా మూడు సంవత్సరాలగా హాస్టల్ లో ఉంటూ కాకతీయ యూనివర్సిటీ కాలేజీలో చదువుతూ ఉంటుంది. ఆమె హాస్టల్లో ఉండటంవల్ల ఫుడ్ కడప వేడి గడ్డలు కావడం వల్ల ఇలా ఆపరేషన్ జరగడం బాధాకరమని ఆయన అన్నారు. వెంటనే విద్యార్థిని కోల్కొని తిరిగి కాలేజీకి పోవాలని కోరుకున్నారు . అలాగే

డాక్టర్తో మాట్లాడి జోష్నాకి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు. ఫిబ్రవరి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం,సాంబాయిగూడెం గ్రామంలో నిర్మించబడిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహ ప్రవేశ పూజల్లో పాల్గొని లబ్ధిదారు ఎస్.కే. జబీనా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబాలకు గృహ నిర్మాణ పథకాల ద్వారా సొంత ఇంటి కల నెరవేరుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం ప్రతి పేద కుటుంబం సురక్షితమైన నివాసంలో గౌరవప్రదంగా జీవించడమేనని పేర్కొన్నారు.గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డీటీ రామారావు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ సంతోష్, ఆర్.ఐ గోపి, అధ్యక్షులు పిరినాకి నవీన్,సాంబాయిగూడెం సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్, గుండగాని నాగేశ్వర రావు, తమ్మిశెట్టి సాంబ, సాధిని సీతయ్య, సారెడ్డి పుల్లారెడ్డి, దేగల కృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాసమల్ల నాగరాజు, మాస్ లైన్ మధుసూదన్ రెడ్డి,చిడేమ్ పగడయ్య, కురసం రాంబాబు,రాజేష్, బాగం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఐక్యత కు మారుపేరు వినాయక కాలనీ

**భూపాలపల్లి ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వినాయక కాలనీ వాసులు తమ ఐక్యతను మరోసారి చాటుకున్నారు. కాలనీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

కాలనీ అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్ ను శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే చైర్మన్, వైస్ చైర్మన్ సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ప్రతి కాలనీకి సమాన ప్రాధాన్యం ఇచ్చి డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పాలన సాగాలని విజ్ఞప్తి చేశారు.




ఈ కార్యక్రమంలో సామల లక్ష్మారెడ్డి, సాదు సదానంద, కసిగంటి భద్రయ్య, రత్నం రోషిరెడ్డి, గార్లపాటి రామ్ రెడ్డి, వావిలాల హరీష్, పసునూటి సుమన్, గోపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మత్తులు చేయిస్తున్న ప్రజా ప్రతినిధులు

- **వరద ఉధృతికి ఏర్పడిన భారీ గుంతల పూడ్చివేత**

**మణుగూరు. ఫిబ్రవరి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం,సమితిసింగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల అరుంధతి నగర్, మామిడి చెట్ల గుంపు ప్రాంతంలోని పూన రవి ఇంటినుండి పార్వతి ఇంటి వరకు గల రోడ్డు గత వర్షాకాలంలో కోడిపుంజుల వాగు వరద ఉధృతికి తీవ్రంగా ధ్వంసం అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు శనివారం నాడు వెంటనే ట్రాక్టర్ ల ద్వారా మట్టిని తెప్పించి భారీ గుంతలను పూడ్చించడం జరిగింది. తమ సమస్య గురించి చెప్పిన వెంటనే స్పందించి పరిష్కరించిన ప్రజా ప్రతినిధులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, మరియు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- **అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
- **సంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరించాలి**

**ఖమ్మం,ఫిబ్రవరి2,(డీడీ9 వార్త):**

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధ ప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# శ్రీరామనవమి నాటికి 'గిరి మాల్ట్' సిద్ధం కావాలి

- **పనుల్లో నాణ్యత పాటించాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం, ఫిబ్రవరి 28 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణ ప్రజలకు, ఆదివాసీ గిరిజనులకు నాణ్యమైన సేవలు అందించేందుకు నిర్మిస్తున్న 'గిరి మాల్ట్' పనులను వేగవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) బి. రాహుల్ ఆదేశించారు. శనివారం భద్రాచలం పట్టణంలోని జీసీసీ గిరి బజార్ను 'గిరి మాల్ట్'గా తీర్చిదిద్దుతున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. శ్రీరామనవమి పర్వదినం నాటికి మాల్‌ట్‌ను ప్రారంభించాలనే లక్ష్యంతో ఉన్నామని, అందుకు అనుగుణంగా ఇంజనీర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మాల్ట్ ముందు భాగం (ఫ్రంట్ ఎలివేషన్) ప్రజలను, పర్యాటకులను ఆకట్టుకునేలా అద్భుతమైన డిజైన్‌తో రూపొందించాలని పేర్కొన్నారు. గిరిజన మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటు, ఆదివాసీ కుటుంబాలకు, పట్టణ వాసులకు కల్తీ లేని నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచడమే ఈ మాల్ట్ ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు.

నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, అత్యున్నత నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మధుకర్, డీఈ హరీష్, టీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త )**

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనగామ mla పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సేవాభావం, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు.

సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి చిరస్మరణీయమని నేతలు కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.




# శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి

- **భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్**
- **ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు**

**భద్రాచలం, ఫిబ్రవరి 28 డిడి9 వార్త**

విద్యార్థులు సి.వి. రామన్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ పిలుపునిచ్చారు. శనివారం కళాశాల ప్రాంగణంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కాంతి పరిక్షేపణంపై సి.వి. రామన్ చేసిన అద్భుత పరిశోధనలకు గాను 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని, అది భారతీయులందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇటువంటి వేడుకలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.



**పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం:**

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన రంగోలి, వకృత్వ, వ్యాసరచన మరియు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు అలరించాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ లో ఘనంగా నిర్వహించిన సైన్స్ డే వేడుకలు..

- **సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉంది.**

**మణుగూరు. ఫిబ్రవరి 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని శ్రీ చైతన్య హైస్కూల్ ప్రాంగణంలో శనివారం నాడు సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 28 సి వి రామన్ "రామన్ ఎఫెక్ట్" ను ఆవిష్కరించిన రోజు. ప్రతి సంవత్సరం ఈరోజు ను "జాతీయ సైన్స్ దినోత్సవం" గా జరుపుకుంటారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డీన్ ఇంచార్జిలు సైన్స్ ఎక్స్ పో ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అభివృద్ధి ఆవిష్కరణలు మానవ మనుగడను దృష్టిలో ఉంచుకుని జరగాలి. హాని కలిగించే విధంగా ఉండకూడదు అని పేర్కొన్నారు. సైన్స్ ప్రయోగాలు ప్రకృతిని మరియు సర్వ జీవరాశులను కాపాడే విధంగా ఉండాలని వివరించారు.సమాజాన్ని చైతన్యవంతం చేసే బాధ్యత మనందరిపై ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వారు తయారుచేసిన ఆవిష్కరణలను ప్రదర్శనగా పెట్టి వాటి గురించి వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు అతిథులను,తల్లితండ్రులను,ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనల ద్వారా రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించాలని పలువురు సూచించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ డే సందర్భంగా చిత్రలేఖనం వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.







# ఘనంగా సైన్స్ దినోత్సవం

**మహదేవపూర్ ఫిబ్రవరి 28 ( డిడి 9 వార్త )**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ మహదేవపూర్ బాలికల పాఠశాల లో శనివారం నాడు ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు,జి.శ్రీనివాస్ వసుద ప్రియ,లీలారాణి ల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు క్విజ్, రంగోలి, డ్రాయింగ్,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో సైన్స్ పాత్ర ఎనలేనిదని, విద్యార్థినీ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.



# పౌర హక్కుల దినోత్సవంలో గ్రామస్తుల వినతి

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 28( డి డి 9 వార్త )**

మండలంలోని మోట్లగూడెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక తహసీల్దార్ సృజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల మధ్య భూసంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ-ఫారెస్ట్ శాఖల సంయుక్త సర్వే నిర్వహించాలని కోరారు. భూ సరిహద్దుల విషయంలో స్పష్టత లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల పట్టాలు కల్పిస్తే స్వచ్ఛంద సేవా సంస్థ ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉందని, అందువల్ల ఇళ్ల పట్టాలు వెంటనే మంజూరు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో ఎన్నాళ్లుగానో ఉన్న ప్రభుత్వ బావిని పునరుద్ధరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో 15 మంది విద్యార్థులు ప్రతిరోజూ రెండు కిలోమీటర్ల దూరంలోని ప్రాజెక్టు నగర్‌కు వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని తల్లిదండ్రులు తెలిపారు. రహదారిలో ప్రమాదాల భయం ఉండటంతో ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయుడిని నియమించాలని, అంగన్వాడీ కేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేయాలని కోరారు. చెరువు తూములు దెబ్బతిన్నాయని, కొత్త తూములు ఏర్పాటు చేసి నీటి నిల్వ ఉండేలా చేసి సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై స్పందించిన తహసీల్దార్ సృజన్ కుమార్ వీలైనంత త్వరగా ఉన్నతాధికారులకు నివేదించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుసం సుశీల, కార్యదర్శి సృజన, జిపిఓ బొప్ప సమ్మయ్య పాల్గొన్నారు.



# బుర్రకథ కళా ప్రదర్శన

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 28 (డి డి 9 వార్త)**

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామంలోని అంగన్వాడీ వన్ సెంటర్లో శనివారం ఈసీసీ డే సందర్భంగా బుర్రకథ కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సిహెచ్ దీప మాట్లాడుతూ ఈ సి సి ఈ డే సందర్భంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ఫ్రీ స్కూల్ యాక్టివిటీస్ పిల్లలు తల్లిదండ్రుల తో చేయించడమైనది అన్నారు. అదేవిధంగా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రత్యేక ఆకర్షణగా ఈరోజు ప్రదర్శించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన కళాకారుడు తండ ముత్తయ్య బుర్రకథ ఒగ్గు కథ గొల్ల కథ డోలు తబలా వాయిద్యాల మధ్య కళ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు స్వప్న పద్మ జోష్ణ దీపిక తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో గంజాయి పట్టివేత: నలుగురు అరెస్ట్

- - 20 కేజీల గంజాయి, కారు, బైక్ స్వాధీనం
- - నిందితులను రిమాండ్‌కు తరలించిన ఎక్సైజ్ పోలీసులు

**భద్రాచలం, ఫిబ్రవరి 28 డిడి9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో భారీగా గంజాయి పట్టుబడింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠాను ఎక్సైజ్ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. అధికారుల కథనం ప్రకారం.. ఏపీలోని సీలేరు, మోతుగూడెం ప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు గంజాయి రవాణా అవుతున్నట్లు ఎక్సైజ్ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో భద్రాచలం ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన ఒక కారు, మోటార్ సైకిల్‌ను ఆపి తనిఖీ చేయగా, వాటిలో తరలిస్తున్న సుమారు 20 కేజీల ఎండు గంజాయి బయటపడింది. దీని విలువ సుమారు రూ. 11 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

గంజాయి రవాణా చేస్తున్న నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి గంజాయితో పాటు ఒక కారు, ఒక మోటార్ సైకిల్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో భద్రాచలం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సీఐ రహీమున్నిసా బేగం, సబ్‌ఇన్‌స్పెక్టర్ అల్లూరి సీతారామరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ భూ భారతి పేరుతో భారీ కుంభకోణం..!

- పేరు మార్చి ప్రజలను మోసం చేస్తున్నారు.
- జనగామ-భూ భారతి స్లాట్ బుకింగ్‌లో భారీ అవకతవకలు జరిగాయి.*
- పూర్తి ఫీజు చెల్లించిన రైతులకే నోటీసులు జారీ చేశారు.
- కిందస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు దర్యాప్తు చేయాల
- రోజుకు నాలుగు ఐదు గంటలే విశ్రాంతి తీసుకుంటూ ప్రజల కోసం హరీష్ రావు పోరాటం..
- దేవాదుల నీళ్ల అంశంలో ప్రభుత్వాన్ని కదిలించిన హరీష్ రావు
- నిరంతరం ప్రజల న్యాయం కోసం పోరాటం బిఆర్ఎస్ కొనసాగుతుం
- జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ ఫిబ్రవరి28(డిడి9) వార్త**

జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ ఎస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీ రు హరీష్ రావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా భూ భారతి వ్యవస్థ, రైతుల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై జన గామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు తీవ్ర విమర్శలు చేశారు. పేరు మార్పే తప్ప విధానం మారలేదు: ధరణి పేరుతో అమలు చేసిన సాఫ్ట్‌వేర్‌ను కేవలం పేరు మార్చి భూ భారతిగా కొనసాగిస్తున్నారణి ఎమ్మెల్యే డా.పల్లా గారు విమర్శించారు. వ్యవస్థలో ఎలాంటి మౌలిక మార్పులు చేయకుండా ప్రజలను మోసం చేయడం సరైంది కాదు.రాష్ట్ర ప్రజలు నిజమైన మార్పును ఆశించారని, కానీ ప్రభుత్వం కేవలం పేరును మాత్రమే మార్చిందని వ్యాఖ్యానిం చారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అహంకార ధోరణితో మాట్లాడటం తగదన్నారు. ప్రజల సమస్యలపై హరీష్ రావు నిరంతర పోరాటం: తెలంగాణ ఉద్యమం నాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడు తన్నీరు హరీష్ రావు గారు అని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలే విశ్రాంతి తీసుకుం టూ మిగతా సమయాన్ని ప్రజల సమస్యల పరిష్కారానికే కేటాయి స్తున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో వచ్చిన ఏ సమస్యైనా ఆయన దృష్టికి వెళ్లకుండా లేదు. వరంగల్ జిల్లాకు వారం రోజుల్లో మూడుసార్లు రావడం ఆయన ప్రజలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.

**-దేవాదుల నీటి అంశంలో ప్రభుత్వాన్ని కదిలించిన హరీష్ అన్న పోరాటం:**

దేవాదుల ప్రాజెక్టు నీళ్లు వరంగల్‌కు అందడం లేదని ప్రజలు ఫిర్యాదు చేయగానే హరీష్‌రావు వెంటనే స్పందించి ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రభు త్వాన్ని నిలదీశారని చెప్పారు. ఆయన పోరాటం వల్లే ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

**హెల్త్ మినిస్టర్‌గా ఉత్తర తెలంగాణ అభివృద్ధి లక్ష్యం:**

హరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఆధునిక వైద్య సేవలు



అందించాలనే లక్ష్యంతో 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హెల్త్ సిటీ ఏర్పాటు కోసం కృషి చేశారు. ఎన్నికల ముందు పూర్తి చేయాలని భావించిన పనులు కొన్ని అడ్డంకుల వల్ల ఆగిపోయినా ఇప్పటికీ వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

**-కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీపై కూడా పోరాటం:**

కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యపై కూడా ప్రజల తరపున పోరాటానికి సిద్ధమవుతున్నారని, ప్రజా సమస్యలపై పోరాటమే ఆయన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు.

**భూ భారతి వ్యవహారంలో భారీ అవకతవకలు:**

జనగామలో భూ భారతి వ్యవహారంలో పెద్ద ఎత్తున అవకతవకలు వెలుగుచూస్తున్నాయి..స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పూర్తి రిజి స్ట్రేషన్ ఫీజు చెల్లించినప్పటికీ సిస్టమ్‌లో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నమోదు చేసి, మిగిలిన మొత్తం అధికారులు, మీసేవ నిర్వా హకులు, బ్రోకర్లు కుమ్మక్కై దారి మళ్లించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కూడా వెయ్యి రూపాయలే నమోదు అయి నప్పటికీ మ్యూటేషన్, డాక్యుమెంటేషన్ పూర్తి చేయడం ప్రజల్లో అను మానాలకు తావిస్తోంది..కిందస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికా రుల వరకు ఈ వ్యవహారం జరిగిందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్త మవుతున్నాయని చెప్పారు.

**-రైతులపైనే భారం వేయడం అన్యాయం:**

ఈ వ్యవహారంపై వేలాది ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే కొంతమంది మీసేవ నిర్వాహకులు, బ్రోకర్లను అరెస్ట్ చేసినప్పటికీ అసలు నష్టపో యింది రైతులేనన్నారు. ఇప్పుడు రైతులకు మిగిలిన డబ్బులు చెల్లిం చాలని నోటీసులు ఇవ్వడం పూర్తిగా అన్యాయమని మండిపడ్డారు. సమావేశాలకు రాకపోతే డబ్బులు వసూలు చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని రైతులు తమ వద్దకు వచ్చి వేదన వ్యక్తం చేస్తున్నారు.

***-సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్:**

పూర్తి డబ్బులు చెల్లించకుండా ఎంఆర్వో కార్యాలయానికి ఫైళ్లు ఎలా వచ్చాయో..సిస్టమ్‌లో తక్కువ మొత్తం చూపిస్తూ మ్యూటేషన్ ఎలా పూర్తయ్యిందో ప్రభుత్వం సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే పల్లా గారు డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులకు జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. రైతుల హక్కులను కాపాడే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీ కోమల విద్యా విహార్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- వైజ్ఞానిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు
- శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి - డైరెక్టర్ పలివెల రవికుమార్

**భద్రాచలం, ఫిబ్రవరి 28 డిడి9 వార్త**

పట్టణంలోని శ్రీ కోమల విద్యా విహార్ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ పలివెల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ ఏడాది 'విమెన్ ఇన్



సైన్స్: క్యాటలైజింగ్ వికసిత్ భారత్' అనే ఇతివృత్తంతో విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. "దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించేలా విద్యార్థులు ప్రదర్శనలు రూపొందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, తార్కిక మే




ధస్సును పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయి." ఈ సందర్భంగా పలివెల రవికుమార్, డైరెక్టర్ మాట్లాడుతూ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతి సాధించి పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. అనంతరం




విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలను ఆయన ప్రారంభించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఊర్మిళ, స్వప్న, స్వప్న ప్రియ, సింధూజ, మోహిని, నాగమణి, రేవతి, సతీష్, జాస్వి, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ రోడ్డు పనులు వేగవంతం

- **మార్చి లోపు పనులు పూర్తి చేయాలి.అధికారులకు మేయర్ ఆదేశాలు.**

**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 28:**
నాణ్యతతో పనులు సకాలంలో పూర్తిచేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా లక్ష్మీనగర్‌లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ప్రాంతంలో రద్దీని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతంగా చేపట్టి మార్చి నెలాఖరులోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రామగుండం నగర పాలక సంస్థ ఈఈ పి.వి. రామన్, ఏఈ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ సైన్స్ డే సందర్భంగా విశ్వ జ్యోతి స్కూల్లో విజ్ఞాన ప్రదర్శన..

- **విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రుల ప్రశంసలు..**

**ఫిబ్రవరి 28 డిడి 9 వార్త వెంకటాపురం.**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విద్యాసంస్థ విశ్వ జ్యోతి స్కూల్లో ఈరోజు నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు క్లాస్ వారీగా వివిధ అంశాలపై రూపొందించిన సైన్స్ ప్రాజెక్టు వర్క్‌లతో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.



ఈ విజ్ఞాన ప్రదర్శనకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు హాజరయ్యారు. విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్టుల పనితీరు, ప్రయోజనాలు, శాస్త్రీయ విశేషాలను తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు ఆసక్తికరంగా వివరించారు.

**ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ,**
పిల్లలకు ఇచ్చిన ప్రాజెక్టు వర్క్‌ను ఎంతో నిబద్ధతతో పూర్తి చేసి, దానిని ఆత్మవిశ్వాసంతో ఎక్స్ప్లెన్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలి" అని తెలిపారు.
అనంతరం ప్రిన్సిపల్ మరియు టీచర్లు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ప్రిన్సిపల్ రామకృష్ణ తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి, విద్యార్థులు చేసిన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరించారు.

**దీనిపై తల్లిదండ్రులు స్పందిస్తూ,**
మా పిల్లలు ఇంత మంచి ప్రాజెక్టులు చేస్తారని మేమెప్పుడూ ఊహించలేదు. ఇలాంటి విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేసిన ప్రిన్సిపల్ గారికి, టీచర్స్ కి పేరుపేరునా ధన్యవాదాలు" అంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నేషనల్ సైన్స్ డే కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచన శక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులకు శుభారంభం

- **49వ డివిజన్ అభివృద్ధికి నిరంతర కృషి.**
- **కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్.**

**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 28:**
రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ నిరుపేద కుటుంబానికి చెందిన దబ్బెట లత ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... 49వ డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ ధూళి కట్ట సతీష్, 48వ డివిజన్ కార్పొరేటర్ నిర్మల తిరుపతి, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి

- **విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్,ఫిబ్రవరి 28,(డీడీ9 వార్త):**
విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి లేకుండా తమ పరీక్షలను రాయాలని ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు ,శనివారం వారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు (స్ట్రెస్ మేనేజ్మెంట్)మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు ఏ విధంగా ప్రిపేర్ కావాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలు వెళ్లే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సరైన నిద్ర మంచి ఆహారం ,యోగ, మెడిటేషన్ మానసిక ఒత్తిడి నివారించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఫలితాలు ఏ విధంగా వచ్చిన సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు,ఏవైనా ఇబ్బందులు ఉంటే టీచర్ లు అవసరమైతే పోలీసు షీ టీమ్స్ ను &, భరోసాను కూడా సంప్రదించాలని విద్యార్థులకు సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పాసంగుల పటి పద్మావతి ఉన్నారు.



# ఆర్జీ–1లో రికార్డు స్థాయి ఉత్పత్తి

- **111% డిస్పాచ్‌తో ముందుకు.**
- **సంక్షేమంలో ముందంజ – జీఎం లలిత్ కుమార్.**



**డిడి9 వార్త/రామగుండం, ఫిబ్రవరి 28:**
సింగరేణి కాలరీస్ కంపెనీ ఆర్జీ-1 ఏరియాలో ఫిబ్రవరి 2026 వరకు లక్ష్యాలను మించి 111 శాతం డిస్పాచ్ సాధించినట్లు జీఎం డి. లలిత్ కుమార్ తెలిపారు. గనుల్లో అధిక ఉత్పత్తి, బొగ్గు రవాణాలో గణనీయమైన వృద్ధి నమోదు అయినట్లు పేర్కొన్నారు.ఉద్యోగుల సంక్షేమం, సీఎంపీఎఫ్ క్లెయిమ్స్ పరిష్కారం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సమిష్టి కృషితో కంపెనీ ప్రగతికి అందరూ భాగస్వాములు కావాలని జీఎం పిలుపునిచ్చారు.



# ఎస్ ఎమ్ ఎస్ కంపెనీ వారి సౌజన్యంతో పాఠశాలకు బల్లలు కుర్చీలు అందజేత..

- **మారుమూల ప్రాంతాల్లో విద్యాభివృద్ధికై సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించిన వక్తలు.**

**మణుగూరు. ఫిబ్రవరి 28 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల మారుమూల వలస ఆదివాసీ గ్రామమైన రేగులగండి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్ ఎమ్ ఎస్ కంపెనీ మణుగూరు వారి ఆధ్వర్యంలో శనివారం నాడు విద్యార్థులు చదువుకోవడానికి సౌకర్యంగా కుర్చీలు, బల్లలను, అలాగే మధ్యాహ్న భోజనం చేసేందుకు వీలుగా ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత ముఖ్య అతిథిగా పాల్గొని వాటిని పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ఆదివాసీ పిల్లల విద్యాభివృద్ధి కోసం ఎస్ ఎమ్ ఎస్ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు.ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఏజెంట్ వేణు మాధవ్ (కె పి యు జి) మైన్, టి.శ్రీనివాసరావు (ఎమ్ పి డి ఓ) జి. స్వర్ణ జ్యోతి (ఎంఇఓ) మరియు స్థానిక వార్డు సభ్యులు గుండి దేవా, ఎస్ ఎమ్ ఎస్ మేనేజ్మెంట్ వారు, స్థానిక నాయకులు ముసలి శ్రీను,ఉపేందర్, యూసఫ్ మొదలగువారు పాల్గొన్నారు.





# ఎస్సీ, ఎస్టీ ల పౌరహక్కుల పై అవగాహన సదస్సు

**చర్ల, ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని లక్ష్మీ కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌర హక్కుల అవగాహన సదస్సులో చర్ల డిప్యూటీ తహసీల్దార్ ముద్ద రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ హక్కుల పట్ల ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ ప్రజల పట్ల ఇతర కులాలకు చెందిన వ్యక్తులు అమర్యాదగా ప్రవర్తిస్తే తీవ్ర చట్ట పరమైన చర్యలు ఉంటాయని, ఎవరైనా హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ ప్రజల శ్రేయస్సు మేరకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి చట్టాలపై అవగాహన పెంచేలా స్థానిక రెవిన్యూ శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిరంతరాయంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని సూచించారు.ఇలాంటి అవగాహన సదస్సులను ఎస్సీ, ఎస్టీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి కాలనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం జోగ మహాలక్ష్మి, ఉప సర్పంచ్ పూనెం సంతోషి, ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి జి.శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ రవికుమార్,వార్డు మెంబర్లు తడికల శివ కుమార్,బీరబోయిన శేఖర్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తూటికుంట్ల గ్రామంలో 68 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్లు

- **శంఖుస్థాపనలో పాల్గొన్న తూటికుంట్ల గ్రామ సర్పంచ్ తూళ్లూరి లక్ష్మి నరసయ్య**

**బోనకల్,ఫిబ్రవరి 28,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద 68 లక్షల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాగ, శనివారం ఆ నిధుల కింద గ్రామంలో అంతర్గః సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ తుళ్లూరు లక్ష్మి నరసయ్య ప్రారంభించారు,అనంతరం సర్పంచ్ తుళ్లూరు లక్ష్మి నరసయ్య మాట్లాడుతు నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కంచర్ల అచ్చయ్య,వార్డ్ మెంబర్లు ఝాన్సీ,లక్ష్మి,సుందరమ్మ,లక్ష్మి,ప్రవీణ్,చిన్నప్ప, సురేందర్,శ్రీను,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నత పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

- **50 ఏళ్ల విద్యా ప్రయాణానికి సాక్ష్యంగా సంబరాలు.**
- **విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు.**

**డిడి9 వార్త/రామగుండం ఫిబ్రవరి 28:**

సింగరేణి ఉన్నత పాఠశాలలో 50వ వార్షికోత్సవ (స్వర్ణోత్సవ) వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి అధ్యక్షతన వేడుకలు జరిగాయి. విశిష్ట అతిథిగా మడ్డి ఎల్లయ్య (ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన వేదికను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ ఏడాది ఛాంపియన్‌షిప్ సాధించిన అఖిల్ అండ్ టీమ్ జి. సిరివల్లి విద్యార్థులకు ప్రత్యేకంగా పురస్కారాలు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ..., గత 50 ఏళ్లుగా ఈ పాఠశాల నుంచి అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్, డిప్యూటీ పర్సనల్ నాగుల వేణు, సీనియర్ పీవో హనుమంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష చంద్రశేఖర్, సేవా సెక్రటరీ బీనాసింగ్, పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# సైన్సుతోనే సాంకేతిక నైపుణ్యం సాధ్యం

- **వైరా ఏసిపి సారంగపాణి**
- **నిరంతర శ్రమ,పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన లక్ష్యాన్నైనా సాధించవచ్చు:ఎస్సై పొదిలి వెంకన్న**
- **అబ్దుల్ కలాం లాంటి గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలి బీపీ నాయక్**
- **షైన్ హై స్కూల్ లో సైన్స్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు**

**బోనకల్,ఫిబ్రవరి 28,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో గల షైన్ హై స్కూల్ లో విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,1వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్ట్స్ తయారు చేసి అందరిని ఆశ్చర్య పరిచారు,వారి ప్రాజెక్ట్స్ గురించి వచ్చిన అతిధులకి క్లుప్తంగా వివరించారు,మొత్తం 60 ప్రాజెక్ట్స్ తయారు చేసారు,ఈ సందర్భంగా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ విద్యార్దులే దేశ ప్రగతికి ముఖ్యం అని,సైన్సుతోనే సాంకేతిక నైపుణ్యం సాధ్యమని విద్యార్దులు శాస్రవేత్తలుగా మారి దేశ పురోభివృద్ధికి తోడ్పాడాలని అన్నారు. బీపీ నాయక్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం లాంటి గొప్ప శాస్రవేత్తలు మన దేశంలో పుట్టారని, అలాంటి వ్యక్తులని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని అన్నారు. ఎస్సై వెంకన్న మాట్లాడుతూ యువత ఎప్పుడు ప్రయత్నిస్తున్నే ఉండాలని,నిరంతర శ్రమ,పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన లక్ష్యాన్నైనా సాధించవచ్చున్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా,డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత,అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు,విజ్ఞాన శాస్త్ర భోదకులు వెంకటేశ్వర్లు, వెంకట్ ,వాణి శైలజ,కవిత,రుక్సానా,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



# చత్తీష్ గడ్ అడవుల్లో భారీ డంప్ కలకలం!!

- **రెండు వేర్వేరు ప్రదేశాల్లో నక్సలైట్ల బారీ దంపు,,,**
- **స్వాధీనం చేసుకున్న భద్రతా బాలాగాలు,,,**
- **ఒక డంప్‌లో లక్షల నగదు, మరొకదానిలోబాంబులు,,**
- **మరో డంప్ నుండిభారీఆయుధాలు,బట్టలూ,ఎలక్ట్రానిక్ సామగ్రి స్వాధీనం,,,**



**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త ఫిబ్రవరి 28**

చత్తీష్ గడ్ అడవుల్లొ ముడుపు లు లభించడం కలకలం రేపింది విశ్వాసనీయవర్గాల సమాచారం మేరకు మావొయిస్టుల ఏరివేతలొ భాగంగా గ్రేహౌండ్స్ బలగాలకు అందిన సమాచారం మేరకు దండకారణ్యం అంతాకూంభింగ్ చేపట్టారు రెండురోజుల కిందట దండకారణ్యంలొ దళకమాండర్ దారుణహత్యకు పాలిపడిన సంఘటన మూడురాష్టాలలొ కలకలంరేపింది పోలీసులను కుదిపేసింది కమాండర్ ను హతమార్చిన మావొయిస్టులను ఏరివేసెందుకు అడవుల్లొ చుట్టుముట్టాయి ఈక్రమంలొ బాంబుక్వాడ్ తనీఖీ చేపట్టింది మూడువేర్వెరు ప్రదేశాల్లొ డంప్ లు లభించినట్లు భూమిలొ పాతిపెట్టిన ప్లాస్టిక్ డ్రమ్ములను భూమిలోనుంచి వెలికితీశాయి ఓకదానిలొ 500 నోట్స్ కట్టలు 46,,50 లక్షలు నగదు,,మరొకదానిలొ ఆయుదాలు,,బట్టలు,, లెటర్ ప్యాడులు,, మూడొదానిలొ బాంబులు,,లభించినట్లు పోలీసులు తెలిపారు ఇంతపొద్దమొత్తంలొ పోలీసులకు పట్టుబడటం లేదా చిక్కడం వెనుక అనేకసందేహాలు వస్తున్నాయి ఇవియెనా ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయె అనే అనుమానాలు బలపడుతున్నాయి ఓకదానికోసం వెలితె మరొకటి దొరికినట్టు అనిపోలీసులు అంటుండగా ఇదిమరొకకోణంలొ లొంగిపోయిన వాల్లె ఆచూకిచెప్పి ఉంటారనె సందేహాలు వ్యక్తం అవుతున్నాయి,,మావొయిస్టులు గతంలొ దాచిన వేర్వేరు ప్రదేశాల్లొ 3 డంప్ లు లభించడం 46లక్ష ల్లో 22 వేల రూపాయల 100 పాత నోట్లు స్వాధీనం కాగా, మిగిలిన 44 లక్షలు 55 వందల రూపాయల నోట్లలో స్వాధీనం అయ్యాయి. ఇప్పటివరకు మొత్తం 1 కోటి 8 లక్షల నగదు గరియాబంద్ భద్రతా బలగాల జవాన్లు స్వాధీనం చేసుకున్నారు.

# మేడారం అభివృద్ధిపై,, పొంగులేటి ఫోకస్,,!!

- జాతర పరిసరాలలో భక్తుల కోసం శాశ్వత పనులు,,,
- జంపన్నవాగు,,చింతలక్రాస్,, గద్దెలప్రాంతం,,చిలకలగుట్ట ఏరియ పరశీలన,,,
- గద్దెల పనులు ఏ మేరకు జరిగాయె పరశీలన,,,
- ఆయాశాఖల అధికారులతొ హరితలొ సమీక్ష నిర్వహన,,,
- సమ్మక్క-, సారలమ్మ దేవతల దర్సనం,,,





**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త ఫిబ్రవరి 28**

ఇక మరింత అభివృద్ధి పనులు చేపట్టి మేడారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మాష్టర్ ప్లాన్ లొ భాగాంగా రెవిన్యు, ఉమ్మడివరంగల్ జిల్లాల ఇంచార్జిమంత్రి పొంగులేటి శ్రీనువాస్ రెడ్డి అన్నారు,,మేడారాన్ని మంత్రిసీతక్కతొ కలిసి సందర్సించారు,మొదటగా జాతరలోని ఎనిమిది ఏరియలలో పర్యటించారు, ఎక్కడెక్కడ పనులుచేపట్టాలొ అధికారులకు చూయించారు, మళ్లీ ఈ పనుల్లేవు,,ఆ పనుల్లేవు అనకూడదన్నారు,,పర్మినెంట్ పనులకోసం ఎంతడబ్బైన ఖర్చుచేసెందుకు ముఖ్యమంత్రి సిద్దంగా ఉన్న ట్లు తెలిపారు, తాగునీరు, పారిశుద్యం,,మరు గుదొడ్లు,,విద్యుత్ సౌకర్యం,,రోడ్లభి వృద్ధి,,ఆరోగ్యం ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు,,జాతర పరిసరాలలొ పర్యటించి మరింతగా చూడటం అధికారుల్లొ ఆశ్చర్యంవేసింది,

**హరితలొ పనులపైసమీక్ష,!!**

మేడారంలొని హరితహోటల్ లొ కలెక్టర్ దివాకర్ టి ఎస్ అద్యక్షతను సమీక్షను నిర్వహించారు శాఖలవారిగా చేపట్టిన పనులవివరాలను తెలపాలని సూచించారు, ఆర్ డబ్ల్యు ఎస్ ,,తాగునీటి పనులను,,డి పి ఓ పారిశుద్య పనులు,,ట్రాన్స్ కో కరెంట్ నిరంతరం ఉండెవిధంగా చూస్తామని తెలిపారు,, మరుగుదొడ్లసౌకర్యం ఎప్పటికి ఉపయేగపడే విధంగా పనులు చేపట్టెందుకు కార్యాచరన రూపొందించుతున్నట్లు తెలిపారు,, ఐటి డి ఏ అధికారులు కూడ పనుల పర్యవేక్షన చేయాల్సి ఉంటుందని తెలిపారు,,అన్నిశాఖల అధికారులు సుదీర్ఘంగా చర్చించి ప్రణాళికలు తొందరగా ఇచ్చినట్లయితె పనులు చేపట్టెందుకు వీలుకలుగుతుంది శాశ్వతంగా చేపట్టెపనులైనందున పనులుచేపట్ట వలసి ఉంటుందని అధికారులు తెలిపారు,, అధికారులు శాఖలవారిగా సిద్దమవుతామని తెలిపారు,,

**పుణ్యక్షేత్రంలోనె పొంగులేటి బస,,!!**

మేడారంలోనె మంత్రులు పొంగులేటి ,,సీతక్క హరితా హొటల్ లొ నిద్రచేశారు పుణ్యక్షేత్రంలొ నిద్రచేస్తె దేవతల అనుగ్రాహం కలుగుతుందనె నమ్మకంతొ పొంగులేటి మేడారం దేవతల సన్నిదిలొ శనివారం బసచేశారు ఆయన వెంట ఎస్పి కేకన్ ,డి పి ఆర్వొ,,దేవాదాయ ఈ వొ ,పూజారుల సంఘం అద్యక్షుడు,,పూజారులు పన్నెండుశాఖల అధికారులు ములుగు డి ఎస్పి, పస్రా సి ఐ దయకర్,, తాడ్వాయి, మేడారం, ఎస్సైలు,

**కాంగ్రేసుపార్టీప్రజాప్రతినిధులు,,!!**

గ్రంథాలయచైర్మెన్,,మార్కెట్ కమిటి చైర్ పర్సన్ రేగకళ్యాణి,,మేడారం ట్రస్టు చైర్ పర్సన్ ఇర్పసునితసునీల్ దొర,,జిల్లా నాయకులు లచ్చుపటేల్ జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్, మండలపార్టి అద్యక్షుడు బొల్లుదేవెందర్ ,పులిసంపత్ ,మేడారం సర్పంచు పీరీలభారతివెంకన్న జిల్లాలోని ఆయామండలాల నాయకులు ,,కార్యకర్తలు




## తహసీల్దార్ చే చలివేంద్రం ప్రారంభం

**చర్ల, ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు శనివారం బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చర్ల మండల తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ఇది ప్రజలకు చాలా ఉపయోగకరమని ఆయనకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా చలి వేంద్రాలు ఏర్పాటు చేయుటకు ముందుకు రావాలని తెలియజేశారు. అనంతరం దొడ్డి తాతారావు మాట్లాడుతు గత సంవత్సరం కూడ బీఆర్ఎస్ పార్టీ తరుపున 22 వేల రూపాయలతో ఫ్రిజ్ విక్రయించి మార్చి నుండి జూన్ వరకు నాలుగు నెలలు నిరంతరం అనేక గ్రామాల నుండి వచ్చే గిరిజనులకు ప్రతీ ఆదివారం సంతకు వచ్చే సంత వ్యాపారులకు దాహం తీర్చేందుకు ఎనిమిది వేల రూపాయలు నీళ్లుకు ఖర్చు పెట్టి బీద ప్రజల దాహం తీర్చేందుకు కృషి చేశామన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా మండల ప్రజల కోసం చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా తృప్తిగా ఉందని ఈ సందర్భంగా తహసీల్దార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి అనిల్, తోటపల్లి మాధవరావు, బిసి సెల్ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వరావు, కనుకు భద్రం, అలవాల కృష్ణ, ప్రేమ్ యూత్ నాయకులు బొజ్జ సాయిప్రణీత్, ఇన్నమూరి సృజన్, తోటపల్లి సాయి, అంకాల శ్రీనివాసరావు మహిళ నాయకురాలు బేతంచర్ల నర్సవేణి, చెనుమళ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం క్రాస్ రోడ్డు నుండి మణుగూరు వరకు ప్రధాన రహదారి
# మరమ్మత్తులకు 50 లక్షలు కేటాయించిన ఎమ్మెల్యే పాయం..

- యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశం..
- ఆర్ & బి అధికారులతో పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్

**మణుగూరు. ఫిబ్రవరి 28**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు పడిన విషయం తెలిసిందే. ఈ మార్గంలో లారీలుమరియు ఇతర భారీ వాహనాల తో పినపాక తదితర ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం ప్రయాణాలు చేస్తూ ఈ గుంతల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అనే విషయాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి R&B అధికారులకు వెంటనే రోడ్డు కు శాశ్వతంగా మరమ్మత్తులు చేయాలని 50 లక్షలు రూపాయలు శాంక్షన్ చేయించి వెంటనే మరమ్మత్తులు ప్రారంభించేలా R&B అధికారులను ఆదేశించారు.శనివారం నాడు దమ్మక్కపేట పంచాయితీ బిటిపిఎస్ దగ్గర రోడ్డు మరమ్మత్తుల పనులు జరుగుతుండగా అధికారులతో పాటు కలిసి పర్యవేక్షించిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్.ప్రజలకు,ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మండల ప్రజల తరుపున సంతోషం వ్యక్తం చేస్తు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్సం రాంబాబు, సొసైటీ మాజీ డైరెక్టర్ గుండగని నాగేశ్వరావు,తమ్మిశెట్టి సాంబ, గుమ్మల వెంకటేశ్వర్లు ,పాయం ప్రవీణ్,పెదబోయిన ఈశ్వర్, చీడెం పగడయ్య,తంత్రపల్లి నవీన్,కేతినేని రాజేష్ బట్ట వినయ్, మాటూరి నవీన్,బట్ట శ్రీనివాస్, పుల్లయ్య, రాము, రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు





## జెడ్పీహెచ్ఎస్ పస్రా, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 28 (డి డి 9 వార్త )**

మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పస్రా పాఠశాలలో శనివారం సాయంత్రం స్కూల్ డే (వార్షికోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, నాటికలు, గేయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యా మరియు సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వన్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంస్కృతిక సంప్రదాయాలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముద్దమైన సువర్ణ, డిఇఓ సిద్ధార్థ రెడ్డి, సర్పంచ్ సుమలత, ఏఎంవో శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంఈఓ దివాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## సియం కప్ ట్రోఫీ రెండవ సారి మెడల్ సాధించిన జానకీపురం క్రీడాకారిణి గద్దల సిరి

**బోనకల్,ఫిబ్రవరి 28,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ ట్రోఫీ రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో బోనకల్ మండలం జానకి పురం గ్రామానికి చెందిన గద్దల సిరి టేబుల్ టెన్నిస్ అండర్19 బాలికల విభాగంలో టీం లీడర్ గా బాధ్యతలు చేపట్టి తన క్రీడ నందు అద్భుత ప్రతిభను కనబరిచి కాంస్య పథకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఖమ్మం జిల్లా క్రీడల అధికారి శ్రీ సునీల్ కుమార్ రెడ్డి విజేత సిరి ని అభినందించారు. ఈ సందర్భంగా సునిల్ కుమార్ మాట్లాడుతూ సియం కప్ ట్రోపి రెండో ఎడిషన్ ప్రతిష్టాత్మక పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారిని సిరి రెండోసారి పథకాలు సాధించటం గొప్ప విషయం అన్నారు. అంతేకాకుండా జిల్లాలోని క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు సీఎం కప్ ట్రోఫీ ఒక చక్కని వేదికగా నిలిచిందని ఆయన అన్నారు. జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బాలసాని విజయకుమార్,గౌరవాధ్యక్షులు కూరపాటి ప్రదీప్,శ్రీ సునీల్ కుమార్ జంగాల సిరిని అభినందించారు. సియం కప్ ట్రోఫీలో మెడల్స్ సాధించేందుకు చక్కటి మెరుగైన శిక్షణ ఇచ్చి తమ కూతురుని విజయ బాటలో నడిపిస్తున్న కోచ్ ఓలేటి సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భద్రాచలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- **7వ, 11వ వార్డుల్లో రోడ్లు – డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన , సర్పంచ్ పూనెం కృష్ణ దొర**



**భద్రాచలం, ఫిబ్రవరి 28 (డిడి9 వార్త):**

భద్రాచలం పట్టణ అభివృద్ధికి మరొక ముందడుగు పడింది. పట్టణంలోని 7వ మరియు 11వ వార్డుల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు.

7వ వార్డు సభ్యుడు కావురి గోపి, 11వ వార్డు సభ్యురాలు భూక్య సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు భద్రాచలం మేజర్ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత హాజరయ్యారు. పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే క్రమంలో రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు వారు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో 1వ వార్డు చెంచు సుబ్బారావు, 3వ వార్డు బొంత రమణ, 4వ వార్డు బండారు శరత్, 6వ వార్డు అబ్బినేని వినీలరాణి, 9వ వార్డు కారం సుజాత, 10వ వార్డు నిట్ట రాజు, 12వ వార్డు కారం దుర్గారావు, 14వ వార్డు ఇలముల అశోక్, 15వ వార్డు సున్నం ఈశ్వరి రావు, 17వ వార్డు సున్నం భూలక్ష్మి, 18వ వార్డు జగ్గా కుమారి, 20వ వార్డు ఇర్ప అనసూయ తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అనంతరం 7వ, 11వ వార్డు సభ్యులు ఎమ్మెల్యే, సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, మహ్మద్ జిందా, ఎండి నవాబ్, సరేళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్, దుద్దుకూరు సాయిబాబా, చింతాడి రామకృష్ణ, మామిడి పుల్లారావు, కొప్పుల శ్రీను, సరేళ్ళ వెంకటేష్, ఎండి బషీర్, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను తదితరులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్, నిడిగొండ లో విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహణ



నిడిగొండలోని సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్ లో ఈరోజు విజ్ఞాన ప్రదర్శన (Science Fair) ఎంతో ఘనంగా మరియు విజయవంతంగా జరిగింది. విద్యార్థులు తమ సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనలను ప్రతిబింబించే అనేక ప్రాజెక్టులను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి వినియోగం, నీటి సంరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, రోబోటిక్స్, స్మార్ట్ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు అద్భుతమైన నమూనాలను రూపొందించారు.

ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆలోచన, అమలు విధానం మరియు సమాజానికి ఉపయోగపడే విధానాన్ని విద్యార్థులు స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా సౌర శక్తితో పనిచేసే గృహ నమూనాలు, నీటి శుద్ధి విధానాలు, పర్యావరణానికి హాని చేయని ఇంధన వనరులపై చేసిన ప్రదర్శనలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుండి విశేషమైన మద్దతు లభించింది. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వారు పాల్గొని, ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ కార్యక్రమాన్ని మహత్తర విజయంగా నిలబెట్టాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి గారు మరియు ప్రిన్సిపాల్ బి. అపరంజని మాట్లాడుతూ, "ఈరోజు విద్యార్థుల ఆలోచనలు వారి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి బాటలు వేస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, పరిశోధనా సక్తిని పెంపొందిస్తాయి" అని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమన్వయంతో నిర్వహించిన ఈ విజ్ఞాన ప్రదర్శన సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్, నిడిగొండ ప్రతిష్టను మరింత పెంచింది. ఈ కార్యక్రమం అందరికీ ఒక ప్రేరణగా నిలిచింది.

## బాలవికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 28(డిడి 9 వార్త )**



ఫాతిమా నగర్‌లోని బాలవికాస పి.డి.టి.సి కేంద్రంలో నిర్వహించిన బాలవికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి అందుబాటును పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు త్రాగునీటి శుద్ధికరణ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను కాపాడేందుకు కమిటీలు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. "నీరు జీవనానికి అత్యవసరమని, నీరు అందరినీ ఏకం చేస్తుందని" పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి సహకారం అందించేందుకు తాము ప్రయత్నిస్తామని చెప్పారు. బాలవికాస్ సంస్థతో కలిసి పనిచేస్తే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారతాయని ఎంపీ అభిప్రాయపడ్డారు. తన జిల్లాలో బాలవికాస్ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చేరుకోలేని అంతర్గత గ్రామాలకు బాలవికాస్ ప్రాజెక్టులు విస్తరించాలని ఆకాంక్షించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను కుటుంబంలా భావించాలని, సమాజం ప్రాజెక్టులను స్వంతంగా స్వీకరించినప్పుడే అవి విజయవంతమవుతాయని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలకు మద్దతు అందిస్తున్న బాలవికాస్ సంస్థను ఎంపీ అభినందించారు. ఒక మహిళ ఎంపీగా కేంద్ర ప్రభుత్వానికి వితంతువులు ఒంటరి మహిళల రక్షణ పునరావసం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశానని, దీనికి సంబంధించిన ప్రతిపాదన రాష్ట్రపతి ఆమోదానికి పంపబడిందని తెలిపారు. ఈ దిశగా బాలవికాస్ సంస్థ నిరంతరం కొత్త ఉత్సాహంతో పనిచేస్తున్నందుకు ప్రశంసించారు. ప్రజల అభ్యున్నతికి సంబంధించిన ఏ అంశమైనా తాను 100 శాతం మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి, బాలవికాస్ పథకాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన విజ్ఞాన ప్రదర్శన ..

- భారతీ విద్యానికేతన్ లో ఘనంగా సైన్స్ డే
- - విద్యార్థుల్లోవెల్లి విరిసిన సృజనాత్మకత
- - వెలుగు చూసిన శాస్త్రీయ ఆలోచన దృక్పథం
- - సైన్స్ ప్రాజెక్ట్స్ తో అదరగొట్టిన బాలబాలికలు..








**ఫిబ్రవరి 28 డిడి9 వార్త వెంకటాపురం.**

నేషనల్ సైన్స్ డే సందర్భంగా భారతి విద్యానికేతన్ లో నిర్వహించిన సైన్స్ డే అబ్బురపరిచింది. విద్యార్థినీ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలుగు తెచ్చేలా జరిగిన ఈ సైన్స్ డే కార్యక్రమంలో బాల బాలికలు సైన్స్ ప్రాజెక్ట్ లతో అదరగొట్టారు. వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం లాంటి అంశాలను ప్రధానంగా తీసుకొని చిన్నారులు చేసిన ప్రాజెక్టులు ఆలోచన రేకెత్తించాయి. విద్యార్థుల ప్రతిభ పాతవాలకు నిలువుటద్దంలా నిలిచిన ఈ కార్యక్రమం వీక్షకులను సైతం అబ్బురపరిచింది. విద్యతోపాటు వివిధ రంగాల్లో విద్యార్థులు రాణిస్తారు అనడానికి ఈ సైన్స్ డే నిదర్శనంగా నిలిచింది. వివిధ అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులతో సైన్స్ డే కోలాహలంగా సాగింది.. విద్యార్థిని విద్యార్థుల్లో నెలకొని ఉన్న శాస్త్రీయ ఆలోచన శక్తికి నిలువుటద్దంలా నిలిచిన సైన్స్ డే లో విద్యార్థుల తల్లిదండ్రులు పుర ప్రముఖులు పాల్గొని ప్రాజెక్టులను వీక్షించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు.. బెజ్జని సుజాత మాట్లాడుతూ... పిల్లలకు ఇచ్చిన ప్రాజెక్టు వర్క్ ను ఎంతో నిబద్ధతతో పూర్తి చేసి, దానిని ఆత్మవిశ్వాసంతో ఎక్స్పెయిన్ చేయడం చాలా ఆనందంగా ఉంది అని, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు.



అనంతరం ప్రిన్సిపాల్ మరియు పాఠశాల టీచర్లు, సిబ్బంది విద్యార్థులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు చేసిన ప్రాజెక్టుల గురించి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి...వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

---



## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో

# పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 28 (డిడి 9 వార్త )**

చిల్పూర్ మండలకేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ E.O లక్ష్మీ ప్రసన్న, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్



పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---





## పాఠశాలలను తనిఖీ చేసిన మోరుమూరు గ్రామ సర్పంచ్ మడకం సుభద్ర

**వాజేడు,ఫిబ్రవరి 28,(డిడి9 వార్త):**

వాజేడు మండలం ములుగు జిల్లా మోరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మొరుమూరు గ్రామ సర్పంచ్ మడకం సుభద్ర సందర్శించి విద్యా పరిస్థితులను పరిశీలించారు.

ఈ సందర్భంగా అరుణాచల పురం, మొట్లగూడెం, గణాపురం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు, తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, శుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు అవసరమైన చోట గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని సర్పంచ్ మడకం సుభద్ర తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా ముందుకు రావాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు గ్రామాభివృద్ధికి విద్యే పునాది అని, విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి కొనసాగిస్తామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు మడకం అనిల్ ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

---

## బిల్లింగ్ స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించిన మోరుమూరు సర్పంచ్ మడకం సుభద్ర

**వాజేడు,ఫిబ్రవరి 28,(డిడి9 వార్త):**

వాజేడు మండలం ములుగు జిల్లా మోరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న బిల్లింగ్ స్లాబ్ పనులను మొరుమూరు గ్రామ సర్పంచ్ మడకం సుభద్ర శనివారం పరిశీలించారు. జరుగుతున్న పనుల నాణ్యత, నిర్మాణ విధానం, పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.

పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు సమయానికి పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

గ్రామాభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా కొనసాగిస్తూ మౌలిక సదుపాయాల మెరుగుదలకు గ్రామ పంచాయతీ కట్టుబడి పనిచేస్తుందని సర్పంచ్ మడకం సుభద్ర పేర్కొన్నారు.

